# మంచీ–చెడూ

నూతక్కి ప్రభాకర్‌బాబు



సాయంత్రం అయిదు గంటలయింది. ఉద్యోగస్థులంతా తమ తమ పనులు ముగించుకొని ఆఫీసునుండి బయలుదేరసాగారు, హాయిగా గాలి పీల్చుకొంటూ.

లత సొరుగు తాళంవేసి తాళాలు పర్సులో పడవేసుకొని కుర్చీలోనుండి లేచింది. ఇంతలో శేఖర్ లతవద్దకొచ్చి "లతా! ఈరోజుకి క్షమించు రేపు తప్పకుండా మీ ఇంటికి వస్తాను. ఈ రోజు శేషగిరివెంట బజారు వెళ్ళాలి" అని చెప్పి సమాధానం కోసం ఎదురు చూడకుండా గబగబా వెళ్ళిపోయాడు.

లత దిగాలుపడి పోయింది. కుర్చీలో కూలబడింది. శేఖర్ మీద విసుక్కొంది "ఏమిటీయన పట్టిక పట్టిక ఆ మహానుభావుడి స్నేహం పట్టారు" అని. శేషగిరిమీద కోపగించుకొంది "ఈ ఫూల్ కి మంచివాళ్ళతో స్నేహం ఎందుకో?" అని

శేఖర్, శేషగిరి, లత ఒకే ఆఫీస్‌లో పనిచేస్తున్నారు. శేఖర్ ఆరునెలల క్రితమే వేరే వూరినుండి ట్రాన్సఫర్ మీద ఇక్కడికి వచ్చాడు. శేషగిరి, లత ఇద్దరు రెండేళ్ళుగా కలిసి పనిచేస్తున్నారు అదే ఆఫీసులో. కానీ లతకి శేషగిరిమీద సదభిప్రాయం లేదు. అతనిని పురుగును చూసినట్లు చూస్తుంది. అందుకు కారణము శేషగిరి ఆమె యెడల ఒమర్యాదగా రెండు మూడుసార్లు ప్రవర్తించడం. అదీగాక బయటకూడ అతని ప్రవర్తన మంచిది కాదని తెలియడం వలన శేషగిరి అంటే లతకి అసహ్యం. ఆ అసహ్యానికి తోడు ఇప్పుడిప్పుడు అతనిమీద కసి, కోపము పెరగసాగాయి. అందుకు కారణము శేషగిరి శేఖర్‌ని తనవెంట త్రిప్పుకొంటూ అతనికి తన దురలవాట్లన్నీ నేర్పుతున్నాడనే అనుమానం. లతకి శేఖర్ మీద మంచి అభిప్రాయం ఏర్పడింది. వారిద్దరిమధ్యా స్నేహం సన్నజాజి తీగలా అల్లుకుపోయింది. స్నేహం ప్రేమగా పరిణమించింది ఇద్దరి మనసులలోను.

ఒకరినొకరు ప్రాణప్రదంగా ఆరాధించుకొంటున్నారు. తన శేఖర్‌ని చెడుత్రోవ పట్టిస్తున్నాడన్న భావన మరింత కసిని కోపాన్ని పెంచింది శేషగిరిమీద లతకి. ఆ భావనే ఆమెలో ఒక విధమైన భయాన్ని రేకెత్తించింది – శేఖర్ చెడిపోతాడేమోనని.

* * *

"శేఖర్! లతకి నీవు నేను కలిసి వుండటం ఇష్టంలేనట్లుంది" రోడ్డుమీద శేఖర్ ప్రక్కనే నడుస్తూ అన్నాడు శేషగిరి.

"ఎందుకని?" ఆశ్చర్యంగా అన్నాడు శేఖర్.

"ఆమెకు నామీద మంచి అభిప్రాయం లేదు. ఇప్పుడుకూడ నే నిదివరకటి మనిషినే అనుకొంటూంది. తనకు కాబోయే భర్త చెడ్డవారితో స్నేహం చేస్తున్నాడంటే ఏ పతివ్రత సహిస్తుంది?"

"లత అలాంటిది కాదు. అయినా నీలో వచ్చిన మార్పుని లత ఈపాటికి గుర్తించే వుండాలి!" అన్నాడు శేఖర్.

"శేఖర్! ఈ లోకం చెడుని గుర్తించినంత తొందరగా మంచిని గుర్తించదు. అలానే నావిషయంలో లతకూడ. అది నా దురదృష్టం." బాధగా అన్నాడు శేషగిరి.

"ఎందుకు శేషగిరి అలా బాధపడతావు. ఏదో తెలిసో తెలియకో కొన్ని తప్పులు చేశాము. ఎల్లప్పుడు అవే చేస్తూంటామా? అయినా..." ఏదో చెప్పబోతున్న శేఖర్‌ని ఆపి.

"అదికాదు శేఖర్. నేను చెప్పేది నీవు అర్థం చేసుకోవటం లేదు. నీవు నా స్నేహంవల్ల చెడిపోతున్నావనే ఆలోచన లత కుండవచ్చు" అన్నాడు శేషగిరి.

"నా స్నేహం వల్ల, నీవు బాగుపడుతున్నావని అనుకోవచ్చుగా" ఎదురు ప్రశ్న వేశాడు శేఖర్.

"అదే నేను చెప్పేది. చెడుని గ్రహించినంత తొందరగా మంచిని గ్రహించరు అని. అయినా ఈ గొడవలేంగాని తొందరగా మాకు పప్పన్నాలు పెట్టించు." హాస్యంగా అన్నాడు శేషగిరి. ఇద్దరూ నవ్వుకొంటూ బట్టల షాపులోకి వెళ్ళారు.

* * *

మర్నాడు ఆఫీసు అవ్వగానే లతతో కలిసి వాళ్ళింటి కెళ్ళాడు శేఖర్. కొంచెం కాలం గడచిన తరువాత తటపటాయించి తన మనసులోని సంగతి బయటపెట్టింది లత. "మీరు శేషగిరితో స్నేహం చేయటం బాగాలేదు."

"బాగా లేదంటే?" ఎదురుప్రశ్న వేశాడు శేఖర్.

కొంచెమాలోచించి 'అతనితో స్నేహం మంచిది కాదు అని నా ఉద్దేశ్యం" అంది లత.

"ఎందుకని?"

"అతని ప్రవర్తన మంచిదికాదని విన్నాను."

"నా ప్రవర్తన మంచిదేగా?"

"అందుకనే చెడ్డవానితో స్నేహం చేస్తే వున్న మంచితనంపోతుందనిచెబుతున్నాను అయ్యగారికి" కొంచెం గట్టిగా అంది లత. శేఖర్ కొద్దిగా నవ్వి,

"నా మంచితనంవలన అతనుకూడ మంచివాడవుతాడని అనుకోవచ్చుగా?"

"ఏమిటి మీరు యింత మొండిగా వాదిస్తున్నారు" కొంచెం కోపంగా అంది లత.

"మొండితనమేదీ లేదు. మంచితనమే లతా! శేషగిరి యిప్పుడు చాలా మంచివాడు. నా ప్రాణ స్నేహితుడు. ఇక యీ విషయమై మనకి వాదన

# నేటి యువత

— కొలనుపాక మురళీధరరావు

గొట్టాంప్యాంట్లు వేసుకొని
పొట్టి, పొడుగు చొక్కానుధరించి
పిచ్చుకగూడులా జుత్తుపెంచుకొని
బూచిలా కనబడుతూ
భవిష్యత్తుగూర్చి ఆలోచించక
జీవితపోరాటంలో తట్టుకోలేక
చేదునిజాలకు నిలబడలేక
బ్రదుకు నిర్లక్ష్యంగా గడుపుతున్నామని
పట్టపగలే కలలుకంటూ తిరిగే
నేటి యువతను చూస్తుంటే
మీకేమనిపిస్తుంది?

నగ్నసత్యాలకు భయపడి
అగ్నిలోపడే శలభాల్లా
మత్తుపదార్థాలను సేవిస్తూ
చిత్తుగతిరిగే యువతీయువకులను
చూస్తుంటే మీకేమనిపిస్తుంది?
పులినిచూసి నక్క వాతలుపెట్టుకున్నట్లు
పలురకాల వేషాలనువేస్తూ
"ఫ్యాషను"పేరిట ఫ్యాషనేటుల
గా మారుతు ప్రగతిపథంలో
నడుస్తున్నామని అధోగతి పాలవుతున్నప్పటికిని
మేం "జాలీ"గా ఉన్నామని
ఆత్మవంచన చేసుకుంటూ
పట్టణాలలోనే గాక
పల్లెలలోకూడా తిరుగుతున్న
ఈనాటి యువతరాన్ని
చూస్తుంటె మీకేమనిపిస్తుంది?

---

అనవసరం' ఖచ్చితంగా అన్నాడు శేఖర్.

"అవునులే ఆ నీచుడి వలలో పడ్డారు. ఇక నా మాటలు మీకెందుకు రుచిస్తాయి." కళ్ళవెంబడి నీరు తిరుగుతూంటగా అంది లత.

'వాడి వలలో కాదు నీ వలలో పడి విముక్తి కోసం ఎదురు చూస్తున్నా" చిలిపిగా అన్నాడు శేఖర్.

* * *

రెండురోజులుగా లత ఆఫీసుకి రావటం లేదు ఇరవై రోజులు సెలవు పెట్టిందని తెలిసి ఆశ్చర్యపోయాడు శేఖర్. కారణము తెలవక, ఆ రోజు సాయంత్రం ఆఫీస్ అవ్వగానే లత ఇంటికెళ్ళి కారణం తెలుసుకోవాలని నిశ్చయించుకొని పనిలో నిమగ్నమైనాడు.

"ఏమిటి శేఖర్! ఇప్పుడేవి ఇన్ని రోజులు సెలవు పెట్టింది" అన్న మాట విని తల ఎత్తి చూశాడు శేఖర్. ఎదురుగా శేషగిరి నవ్వుతూ నిలబడి వున్నాడు. ఏదో సమాధానం చెప్పబోయాడు. కానీ ఎదురుగుండా గేటులో నుండి లోపలికి వస్తున్న లతని చూడగానే ఆగిపోయి ఆమె వంకే చూడసాగాడు. ఆమె దగ్గరౌతున్న కొలదీ ఆమె చేతిలోని పసుపు రాసిన కవర్లు శేఖర్ దృష్టిలో పడి అతనిగుండెని వేగంగా కొట్టుకొనేటట్లు చేస్తున్నాయి. లత సరాసరి శేఖర్ సీటువద్ద కొచ్చింది.

"నా పెళ్ళికిమీరు తప్పకుండా రావాలి" అంటూ ఒక కవర్ తీసి శేఖర్ చేతికిచ్చి మరొకటి శేషగిరికిచ్చి ప్రక్క సీటు వద్దకెళ్ళింది. ఆమె వదనంలో చిరునవ్వు చిందులాడుతూంది.

శేఖర్ అప్రతిభుడై పోయాడు. ఎదురుగుండా ఏమి జరుగుతూందో కూడ అతనికి తెలవటము లేదు వినిపించటము లేదు ఒకటే మాట అతని చెవులలో గింగురు మంటూంది.

"నా పెళ్ళికిమీరు తప్పకుండారావాలి"

శేఖర్ స్థితిచూసి శేషగిరికంగారుపడిపోయాడు. "ఎందుకు లత మరొకరిని పెళ్ళిచేసుకొంటూంది." ఆ ప్రశ్నకి సమాధానము దొరకలేదతనికి.

శేఖర్ భుజాలమీద చేతులేసి "ఎందుకు జరిగిందిలా?" గట్టిగా అడిగాడు. అలా దాదాపు నాలుగు సార్లు ప్రశ్నించాడు.

"ఈ విషయమై నీకెంత తెలుసో నాకూ అంతే తెలుసు" నీరసంగా అన్నాడు శేఖర్.

శేషగిరి నెమ్మదిగా వెళ్ళి తన సీటులో కూర్చున్నాడు. తన ప్రక్క సీటులో వున్నతనికి శుభలేఖ ఇస్తూంది లత నవ్వుతూ. కసిగా చూసాడు ఆమె వంక శేషగిరి. లత అందరికీ శుభలేఖలిచ్చి, ఒకసారి శేషగిరి, శేఖర్‌వంక చూసి గబగబా బయటకు వెళ్ళిపోయింది. ఆమె కనుల నుండి కన్నీరు జలజలాకారసాగింది. కన్నీటిని బలవంతాన ఆపుకొని రిక్షా ఎక్కింది లత.

శేఖర్ మనసు పనిచేయటం మానివేసింది. శరీరం ఎప్పుడో మానివేసింది. అతని మెదడులో ఒకటే ప్రశ్న లత ఎందుకిలా చేసింది?"

ఆ ప్రశ్నకొకటే సమాధానం "శేషగిరితో స్నేహం చేశానని"

అంతకన్నా సమాధానం అతనికి తట్టటము లేదు కాని అతని మనసే ఆ సమాధానాన్ని వ్యతిరేకిస్తూంది 'ఈ సమాధానం వింటే ఎవరన్నా నవ్వుతారు." అని హేళన చేస్తూంది. అయితే మరేమిటి కారణము.

ఆ ప్రశ్నకి సమాధానము దొరకలేదు

రెండురోజులుగా ఆఫీసుకి వెళ్ళటం మానుకొన్నాడు రూమ్‌లోనె కాలం గడిపాడు. కానీ ఈ నాడు ఎంతకీ రోజు గడవడంలెదు. రేపే లత పెళ్ళి వెళ్ళాలా? వద్దా? అదీ తేలడం లేదు సాయంత్రం అవగానే శేషగిరి ఇంటికి వెళ్ళాడు. ఆ ఇంటిలో ఎవరెవరో వున్నారు. అంతకు ముందెన్నడూ చూడలేదు వాళ్ళని. శేషగిరి నాన్నగారువచ్చి" రా బాబు. లోపలికి వచ్చికూర్చో ఇప్పుడు అమ్మాయిని చూడడానికి పెళ్ళివారొచ్చారు. శేషగిరి పంతులు గారిని పిలుచుకు రావటానికెళ్ళాడు." అన్నారు.

"అయితే నేను వెళ్ళి వస్తాను." అంటూ వెనుదిరగబోయాడు శేఖర్.

"అయితే నేను వెళ్ళివస్తాను" అంటూ వెనుదిరగబోయాడు శేఖర్.

"అహా! అదేమిటి బాబు శేషగిరి చెల్లెలు నీ చెల్లెలు కాదా? నీ పుణ్యమా అంటూ మా వాడు మళ్ళీ మానవజన్మ ఎత్తాడు. నిజంగా నీతో స్నేహం చేసిన తరువాతే వాడు మంచివాడయి ఈ నాడు చెల్లెలిపెళ్ళి చేయగల్గుతున్నాడు. ఈ కుటుంబాన్ని కష్టాలనుండి తప్పించాడు. ఇదంతా నీ చలవే. నీ ఋణం జన్మ జన్మలకీ తీర్చుకోలేము. ఆయన కళ్ళల్లో నీరు సుడులు తిరగసాగాయి.

'అబ్బె! నేనేం చేశానండి" మొహమాటపడ్డాడు శేఖర్.

"నీవు మొదటిసారి వాడితో ఇంటికి వచ్చినప్పుడే గమనించాను నీ మంచితనాన్ని. అందుకే అప్పుడు భయపడ్డాను వాడి స్నేహం వలన నీవు చెడిపోతావేమోనని. కానీ నీ వలనే వాడు బాగు పడతాడని ఊహించలేకపోయాను. ఏమైనా ఒక కుటుంబాన్ని నీ మంచితనం వలన నిలబెట్టావు." కృతజ్ఞతాపూర్వకంగా అన్నారాయన

శేఖర్ కి ఎంతకీ అంతుపట్టలేదు అతనిలోని గొప్పతనము. కానీ ఒక విషయం కలాయిసి

వ్యాసం – 2

# లైంగిక విద్య

కొన్ని దేశాల్లో ఈ విద్యను కుటుంబ జీవన విద్య అంటారు. అది స్త్రీ పురుష జాతుల మధ్య గల సంబంధాన్ని నైతికబద్ధంగా, శీలయుక్తంగా మార్చే శాస్త్రం.

జీవిత ప్రమాణాలను పెంచి నైతిక సాంఘిక విలువలు పొందటానికి కావలసిన తర్ఫీదుకు దోహదమిచ్చే శాస్త్ర మిది. యువతీ యువకుల్లో యిది స్వేచ్ఛందమైన నడవడికను అలవరుస్తుంది. స్నేహితుల్లో బంధువుల్లో సంఘంలో ఎలా మెలగాలో నేర్పుతుంది. స్పష్టంగా చెప్పాలంటే వ్యక్తిలోని శక్తులన్నింటిని సంఘటిత పరచి, వాటికి ప్రేరణ కలిగించి, సంపూర్ణవ్యక్తిత్వాన్ని, తన సహచరుల మేలుకోసం పాటుబడేట్లు చేసి వ్యక్తి జీవితాన్ని ధన్యం చేస్తుంది.

లైంగిక విద్యలో ప్రధానంగా నాలుగు అంశా లున్నాయి.

1. మనోబలాన్ని, మానవ సంబంధాలని సక్రమం చేయడం
2. కుటుంబ నిర్మాణానికి, గృహ శాస్త్రాభివృద్ధికి తోడ్పడటం.
3. తల్లిదండ్రుల వృత్తులను బిడ్డలు నేర్చుకోవడానికి దోహదం చేయడం.
4. లైంగిక సంబంధాన్ని క్రమబద్ధం చేయడానికి కావలసిన విజ్ఞానాన్నివ్వడం.

లైంగిక విద్యను చిన్నవయస్సులో బోధించడం మంచిదా?

దీనికి సమాధానంగా రెండు విషయాలను చెప్పుకోవచ్చు, ఆకలి తర్వాత లైంగిక వాంఛ జీవితంలో చాలా ప్రధానమైనట్టిది. చాలా బలవత్తరమైనట్టిదికూడా. బాలుడు పెరిగేటప్పుడు. తన సహచరుల సాంగత్యం వలనా వారి ప్రవర్తనలను గమనించడం వలన తనకు గల సహజ జ్ఞానం వలన లైంగికత్వాన్ని గురించి నేర్చుకుంటాడు. పసివారు కూడా లింగ భేదాలు గుర్తించగలరు. పల్లీయులు జంతుజాలం నుండి లైంగిక విజ్ఞానాన్ని పొందుతారు.

లైంగిక సహజ జ్ఞానం జీవితాల్లో అల్లుకుపోయింది. కాబట్టి లైంగిక విజ్ఞానం అందరిలో సహజంగా ఉద్భవిస్తుంది. అందుకని లైంగికత్వమంటే ఏమిటో పిల్లలకు తెలీదనుకోవడం అబద్ధం వారు లైంగికత్వమంటే ఏమిటో తెలుసుకోవడమంటే, దానిలోని మర్మాలను తెలిసికోవడం కాదు కేవలం అవగాహన కూడా కాదు. పిల్లల్లో వున్న జిజ్ఞాస మక్కుటమయింది. ఈ జిజ్ఞాస వీరిలో గల సహజమైన విషయం. ఇది వారి మానసికాభివృద్ధికి చాలా అవసరం. జీవితం ఎలా ప్రారంభమవుతుందో సంతానోత్పత్తి ఎలా జరుగుతుందో, వారి పెరుగుదల అభివృద్ధి సహజంగా ప్రతివారికి తెలిసినట్టివే అంతమాత్రాన వారిలో వున్న జిజ్ఞాస తృప్తి చెందదు అందుకని లైంగిక విజ్ఞానాన్ని సంపాదించుకోవడం ఎంతైనా అవసరం. అట్లని

**డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి**

మిడి మిడి విజ్ఞానం అపాయాలకు దారితీయవచ్చు. దాని ఫలితంగా లైంగిక సర్దుబాట్లు చేసుకోవడం చేతకాక జీవితాన్నే వ్యర్థం చేసుకోవచ్చు.

చిన్నతనంలోనే లైంగికవిద్యాబోధన చేయడం వారిలో లైంగిక తృష్ణను రెచ్చగొట్టి పెడమార్గాలు పట్టించడానికి దోహదకారి అని చెప్పడం అంత సమంజసమైన విమర్శ కాదు. అట్లాగే లైంగిక విజ్ఞానం సంపూర్ణంగా పొందిన వ్యక్తి తన లైంగిక జీవితాన్ని నైతిక త్రోవలో నడిపించుకోగల డనడంకూడా సరైంది కాదు. అందుకని లైంగిక విజ్ఞానం అవసరం లేదని చెప్పడం శుద్ధ తప్పు

లైంగిక విజ్ఞానం అన్ని తప్పులను సరిదిద్దడానికి ఉపయోగపడక పోయినా, విశాలంగా ఆలోచిస్తే దాని వలన చాలా లాభాలు పొందవచ్చు.

(ఎ) కుటుంబ సంబంధ బాంధవ్యాలను పటిష్ఠంచేసి విచ్ఛిన్నం కాకుండా కాపాడుతుంది.

(బి) సాంఘిక బాంధవ్యాల్లో అవసరమైన సర్దుబాట్లు చేసుకొంటూ భిన్నవ్యక్తుల మధ్య సంఘీభావాన్ని అభివృద్ధి చెందిస్తుంది.

(సి) తత్ఫలితంగా జాతిలో సామరస్యమైన వాతావరణం ఏర్పడుతుంది.

లైంగిక విషయాలు ఎక్కువగా యువతీయువకులకు సంబంధించినట్టివి కొత్తకొత్త ఉద్రేకాలు శక్తులు ఎదురైనప్పుడు వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలో, ఏవిధంగా సరిదిద్దుకోవాలో నేర్చుకోవచ్చు. దానికి కావలసిన వాతావరణం వీరికి చాలా అవసరం. అలాంటి వాతావరణం వారికి ఎప్పుడు అందు బాటులో లేక పోయిందో, అప్పుడు వారు లైంగిక సమస్యలకు గురి అయి వ్యసనాలకు లోనవుతారు. అలాటి వాతావరణాన్ని లభింప చేయగల సంస్థలు మూడే ఉన్నాయి. (1) తల్లిదండ్రులు – కుటుంబం. (2) పాఠశాలలు – ఉపాధ్యాయులు. (3) స్నేహితులు – సంఘం

పిల్లల శ్రేయానికై తల్లిదండ్రులు ఎంతటి మహత్కార్యమైనా చేస్తారు. పిల్లల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. కుటుంబమనే వ్యవస్థ చాలా ప్రాధాన్యమైంది: ప్రథమమైంది కూడా. తక్కిన వ్యవస్థలు ద్వితీయాలు తల్లిదండ్రుల వలన కలిగిన భయంచేత ఎందరో యుక్తవయస్కులు జీవితాలను ఎంతో కట్టుబాట్లతో గడుపుతారు. యుక్తవయస్కులను మితిమీరిన అదుపుల్లో ఉంచరాదు. అట్లాగని అమిత స్వేచ్ఛకూడా యివ్వగూడదు. తగినంత మేరకు సంతానానికి లైంగిక ప్రవర్తన, లైంగిక వ్యసనాలు వాటి బాగోగులు తెలుపడం లేక చర్చించడం చాలా మంచిది

ఒక అవ్వ తన మనుమలతో జంతు ప్రదర్శనశాల చూడ్డానికి వెళ్ళింది. పిల్లలు బోనులో కొంగ పిల్లల్ని చూసి "అవ్వా! అవి ఎలా వచ్చాయి" అని అడిగారు. "కొంగలు వాటిని పుట్టించాయి" అని అవ్వ చెప్పింది, అది చిన్న పిల్లలకు అర్థం కాలేదు "మన అవ్వకూడా చిన్న చిన్న అవ్వల్ని పుట్టిస్తే బాగుండు" అని వారిలో వారు చెప్పుకొన్నారట. కనుక పిల్లలకు అవసరమైనంతమేరకు లైంగిక విజ్ఞానాన్ని అందించడానికి తల్లిదండ్రులు వెనుదీయకూడదు.

తల్లిదండ్రుల తర్వాత అంతే ప్రధానమైన అంశం పాఠశాలలు – వాటిలోని ఉపాధ్యాయులు. విద్యార్థులకు ఉపాధ్యాయులు తలిదండ్రుల్లాటి వారు చిన్న వయస్కుల్లో సృజనాత్మకావసరోద్రేకాన్ని Creative urge impulse కలిగించి, అభివృద్ధి చెందించడం వారి కర్తవ్యం. ఉపాధ్యాయుల శక్తి సామర్థ్యాలు పాఠశాలలకి ఒరిపిడి రాళ్ళ లాంటివి.

లైంగిక నైర్మల్యం అపాయాలకు దారి తీస్తుంది. లైంగిక స్వేచ్ఛందానికి అలవాటు పడ్డవాళ్ళ వైవాహిక జీవితాలు రసవంతంగా వుండవనేది ఒక సాధారణ ఉద్దేశ్యం. కళాశాల విద్యార్థులు ముఖ్యంగా పాశ్చాత్య దేశాల్లో లైంగిక విషయాలను గూర్చి చర్చించుకుంటూ వుంటారు.

యువతీ యువకులు చదువుకొనే మిశ్రమ పాఠశాలలమీద ఒక విధమైన కువిమర్శ లేవదీయబడింది. అలాటి స్కూళ్ళు ఉండడం ఉచితమా అనుచితమా? ఈ పాఠశాలల్లో యువతీ యువకులు చాలా చేరువగా వుంటారు. శారీరకాకర్షణ కలగడం సహజం. ఇది సమస్యలకు దారి తీస్తుందనడం సమంజసం కాదు. ఉపాధ్యాయులు వాళ్ళలో సృజనాత్మకావసరోద్రేకం కలిగిస్తే సామరస్యం సౌజన్యం ఏర్పడుతుంది. అలాంటి పాఠశాలల్లో చదివిన యువతీయువకులు జీవిత భాగస్వాము

---

స్ఫురించింది అతని మనసులో. మానవుడు ముందు చెడుకి ప్రాముఖ్యత నిచ్చి తరువాత అనుభవముమీద మంచిని గ్రహిస్తాడు."

"అవును. ఇది నిజమే. అందుకే అత నేను శేషగిరి స్నేహం వలన చెడిపోతానని ఊహించి నన్ను తన జీవితం నుండి వేరుచేసింది హా! ఇదీ ఒకందుకు మంచిదే. ఈ మాత్రం మంచీ చెడుని గ్రహించలేని స్త్రీ జీవితంలోని లోటు పాట్లని ఎలా తెలుసుకొని జీవితాన్ని సుఖమయం చేసుకొంటుంది? తనలో తానే అనుకొన్నాడు శేఖర్. అతని మనసు ప్రశాంతంగా వుందిప్పుడు.

"ఏమిటోయ్ బయట నిలబడ్డావు లోపలికి పద" అంటూ శేషగిరి శేఖర్‌ని లోపలికి తీసుకెళ్ళాడు బయటినుండి వచ్చి.

★